## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బంజారాహిల్స్: విద్యుత్ కేబుళ్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల కత్తిరింపు, ఇతర పనుల కారణంగా బంజారాహిల్స్ సబ్ డివిజన్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టీజీఎస్‌పీడీసీఎల్ బంజారాహిల్స్ డివిజన్ ఏడీఈ గోపి ఒక ప్రకటనలో తెలిపారు.

- రవీంద్ర సొసైటీ సబ్ స్టేషన్ పరిధిలోని కాకతీయ హిల్స్, రోడ్డు నంబర్ 8,9, 10,11, శ్రీ చైతన్య స్కూల్ లేన్, మజీదు లేన్, టోలీచౌకి సబ్ స్టేషన్ పరిధిలోని ఎమ్మెల్యే కాలనీ విజయ శాంతి నివాసం ఏరిడాయా, హనుమాన్ టెంపుల్, సురేష్‌రెడ్డి నివాస ప్రాంతం తదితర ప్రాంతాల్లో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కరెంట్ సరఫరా ఉండదు.
- రవీంద్రసొసైటీ సబ్ స్టేషన్ పరిధిలోని రోడ్డు నంబర్ 1 నుంచి 7వరకు, కాకతీయ హిల్స్, కేఎమ్ఐ హిల్స్- 1ప్రాంతాల్లో, ఫిలింనగర్ సబ్ స్టేషన్ పరిధిలోని ఫిలింనగర్, పరుచూరి గోపాల కృష్ణ నివాసం, బీవీ మోహన్‌రెడ్డి నివాసం, ఆంధ్రజ్యోతి లేన్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5వరకు కరెంట్ సరఫరా ఉండదని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు.

## ఏడాది పాలనలో..అరెస్టులే

శంషాబాద్ రూరల్, జనవరి 6 : జూపార్కు నుంచి ఆరంఘర్ వరకు రూ. 800 కోట్లతో చేపట్టిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను సోమవారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభోత్సవాన్ని అడ్డుకుంటారనే నెపంతో శంషాబాద్‌లో బీజేపీ నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రజాధనంతో నిర్మాణం చేసిన ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఎంఐఎం పార్టీ రంగుపోసుకోవాడన్ని నిరసిస్తూ శంషాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో సమావేశమైన బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఏడాది పాలనలో కేవలం ప్రతిపక్షాలను అరెస్టు చేయడంతో పాటు అక్రమ కేసులు నమోదు చేయించడానికి సరిపోయిందన్నారు. అరెస్టు చేసిన బీజేపీ నాయకులను శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి,కార్పొరేటర్ తోకలశ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్, అంజన్‌కుమార్‌గౌడ్, రాజ్‌భూపాల్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య, చంద్రయ్యలతో పాటు పలువురు ఉన్నారు.



పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకులు





మణికొండ మర్రిచెట్టు ముందు రద్దీగా మారిన ట్రాఫిక్ దృశ్యం. రోడ్డుపైనే వ్యాపార కేంద్రాల దృశ్యం

# ట్రాఫిక్ అస్తవ్యస్థం..గందరగోళం

### రోడ్లపైకి చిరువ్యాపారాలు.. వాహనాల పార్కింగులు

#### అపరిష్కృతంగా మారిన రద్దీ సమస్య.. పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు

మణికొండ, జనవరి 6 : ఉదయం మొదలు...రాత్రి పన్నెండు గంటల వరకు మణికొండ, నార్సింగి పట్టణ కేంద్రాలల్లో ట్రాఫిక్ రద్దీ రోజురోజుకు పెరిగిపోతుంది. చిన్నచిన్న వ్యాపారాలు ఫుట్‌పాత్‌లపై నిర్వహిస్తుండటంతో అక్కడకు వచ్చే వాహనదారులు రోడ్లపైనే తమ వాహనాలను పార్కింగి చేయాల్సి వస్తోంది. ఫలితంగా రోడ్డుపై వెళ్లే వారికి నిత్యం గంటల తరబడి ట్రాఫిక్ రద్దీ పెరిగి అస్తవ్యస్థంగా ప్రధాన కూడళ్లు తయారయ్యాయి. ప్రధానంగా మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిచెట్టు సర్కిల్, ఆర్టీఏ కార్యాలయం వెళ్లే రహదారి, ఆంధ్రా బ్యాంకు సర్కిల్, అలిజాపూర్ చింతచెట్టు సర్కిల్, నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో నార్సింగి టీ జంక్షన్, వైయస్సార్ జంక్షన్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సర్కిల్‌ల్లో నిత్యం ట్రాఫిక్ రద్దీ ఉంటుంది.

- మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిచెట్టు సర్కిల్, ఆర్టీఏ కార్యాలయ ప్రాంతం నుంచి పంచవటికాలనీ వరకు రోడ్డుకు రెండు వైపులా చిన్నచిన్న వ్యాపార కేంద్రాలన్నీ రోడ్లపైకి వచ్చేశాయి. దీంతో వాహనాల పార్కింగులు మొత్తం రోడ్లపై పెడుతుండటంతో అత్యవసరంగా ముందు కు వెళ్లాల్సిన వారికి ఇబ్బందులు తప్పడం లేదని ప్రజలు వాపోతున్నారు. రోడ్లను చుట్టుపక్కలా విస్తరించి, చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉందని మణికొండ వాసులు కోరుతున్నారు.
- మణికొండ ఆర్టీఏ కార్యాలయం-శివాలయ ప్రాంగణంలో ట్రాఫిక్ అస్తవ్యస్థంగా తయారైంది. ఆంధ్రాబ్యాంకు సర్కిల్‌లో ప్రతి నిత్యం గంటల తరబడి రద్దీ ఉంటుంది.
- అలిజాపూర్ ప్రాంతంలో సాయంత్రం సమయంలో ట్రాఫిక్ రద్దీ పెరుగుతుంది. అధికారులు ఈ ప్రాంతాలపై కంటితుడుపు చర్యలు తీసుకుంటుండటంతో రోజురోజు పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.
- నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి టీ జంక్షన్ నుంచి వైయస్సార్ సర్కిల్ వరకు ఎక్కడా యూ టర్న్ లేకపోవడంతో గచ్చిబౌలి, శంకర్‌పల్లి, ఆరేమైసమ్మ రహదారుల నుంచి వచ్చే వాహనాలు ఉదయం, సాయంత్రం వేళల్లో తరలివస్తుంటాయి. దీంతో ఇక్కడ ట్రాఫిక్ రద్దీ గంటల సమయం పడుతుండటంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.
- నార్సింగి టీ జంక్షన్ వద్ద ఒకరిద్దరు కానిస్టేబుళ్లు విధులు నిర్వహిస్తున్నా ఈ రద్దీని నిలువరించడం సాధ్యం కావడం లేదని తెలుస్తుంది. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సిగ్నళ్లను ఏర్పాటు చేస్తే సమస్యలు కొంతమేర అధిగమించవచ్చునని ప్రజలు అంటున్నారు.
- ట్రాఫిక్ పోలీసులు కేవలం చలాన్లపై అధిక దృష్టి సారిస్తుండటంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారిపోతుందని, అనేక మంది ప్రజలు బాహటంగానే పోలీసుల తీరుపై విస్మయం వ్యక్తంచేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలపై ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి ప్రత్యామ్నాయ చర్యలకు ఉపక్రమించాలని వాహనదారులు విన్నవిస్తున్నారు.

## వాహనాలన్నీ రాంగ్ రూట్లోనే..

### బోరబండ బస్ టెర్మినల్ చౌరస్తాలో షరా మామూలు

ఎర్రగడ్డ: బోరబండ బస్ టెర్మినల్‌కు నగరంలోని వివధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులు రోజుకు సుమారు 850 ట్రిప్పులు తిరుగుతుంటాయి. వేల సంఖ్యలో అటు ఇటు వెళ్లే వాహనాలు సరే సరి. ఐతే ఆర్టీసీ బస్సులు మినహా ఇతర వాహనాలన్నీ బస్ టెర్మినల్ పరిసరాల్లో రాంగ్ నుంచి రాత్రి 11 గంటల మధ్య ఈ పరిస్థితి ఉంటున్నది. దీంతో ట్రాఫిక్ అస్తవ్యస్థంగా మారి వాహనాలు ఎక్కడికక్కడ నిల్చిపోతున్నాయి.

- బస్ టెర్మినల్ చౌరస్తా నుంచి సైట్-3, పర్వతనగర్, రాజీవ్‌గాంధీనగర్, ఎర్రగడ్డ, యూసుఫ్‌గూడ తదితర ప్రాంతాలకు వెళ్లటానికి మార్గాలుండగా అన్ని మార్గాల్లోనూ బైక్‌లు రాంగ్ రూట్లలో చక్కర్లు కొడుతుంటాయి.
- బస్ టెర్మినల్ వద్ద ఇద్దరు ట్రాఫిక్ పోలీసులు ఉదయం నుంచి విధులు నిర్వహిస్తుంటారు. సాయంత్రం వేళ మరో ఇద్దరు డ్యూటీ నిర్వహిస్తే ట్రాఫిక్ వ్యవస్థ కొంత మెరుగు పడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.
- ఆర్టీసీ బస్సుల రాకపోకల సమయపాలనకు వీలు పడుతుందని పేర్కొంటున్నారు.



బోరబండ బస్ టెర్మినల్ వద్ద రాంగ్ రూట్లో వెళ్తున్న ద్విచక్ర వాహనాలు.. ఆగిపోయిన ఆర్టీసీ బస్సు

## సమస్యల పరిష్కారంలో ముందుండాలి

### నాయకులకు సూచించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి



పట్లోళ్ల కార్తీక్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 6: ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లో ఉంటూ వారు సమస్యలపై స్పందించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. సోమవారం అత్తాపూర్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అప్పారెడ్డి ముఖేష్ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై ఆయనతో చర్చించారు. అనంతరం కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాసమస్యలను తెలుసుకొని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కార మార్గాలు చూపించాలన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారికి సమస్యలు లేకుండా చూడాలన్నారు.
ఈ కార్యక్రమం లో నాయకులు లక్ష్మణ్, జగన్, శ్రీనివాస్, గణేష్, కిరణ్, విక్రమ్ పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్‌నగర్,జనవరి 6: రాష్ట్రంలోని సివిల్ సప్లైయ్స్ హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.యూసుఫ్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వారం రోజులుగా కార్మికులు చేస్తున్న సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ప్రభుత్వం అంగీకరించిన అంశాలపై జీవో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హమాలీ కార్మికులు సమ్మె దిగారని వారి సమస్యలను పరిష్కారం చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.
కొత్త కార్మికులను తెచ్చి పనిచేయించేందుకు ప్రయత్నించడం,సమ్మె చేస్తున్న కార్మికులను తొలగిస్తామని బెదిరింపులు చేయడం ప్రభుత్వం మొదలు పెట్టిందని ఆరోపించారు.




## ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై సదస్సు



ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సదస్సులో ప్రసంగించిన ఉమాశంకర్ దేసుకు జ్ఞాపిక అందజేస్తున్న సదస్సు నిర్వాహకులు

బంజారాహిల్స్,జనవరి 6: ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌లో సృజనాత్మకను పెంచడం ద్వారా సామాజికంగా ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశంపై బంజారాహిల్స్‌లోని ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాలలో వారంరోజుల పాటు ఇంటర్నేషనల్ ఫాకల్టీ డెవలప్‌మెంట్(ఎఫ్‌డీపీ) సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఈ సదస్సును జెన్ ఏఐ పయనీర్ సంస్థ సీఈవో ఉమాశంకర్ దేసు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ..ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌లో సరికొత్త పోకడలపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలన్నారు. అదే సమయంలో సమాజంపై ఎలాంటి ప్రభావం పడుతుందనే కోణంలో కూడా ఆలోచన చేయాల్సి ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ట్రెండ్ నడుస్తోందని, అన్ని కళాశాలలు ఈ అంశంలో మరింత నైపుణ్యాలను పెంచుకోవాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యుడు జస్టిస్. ఇబ్రహీం సిద్దిఖి, ప్రిన్సిపాల్ మహిపాల్ సింగ్ రావత్. డీన్ ఫర్హతుల్లా హుస్సేనీ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాలు

### నార్సింగి మార్కెట్ కమిటీ తొలి సమావేశంలో పలు తీర్మానాలు



నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశంలో పలు సమ్యలపై చర్చిస్తున్న కమిటీ చైర్మన్ కోట వేణుగౌడ్ తదితరులు

మణికొండ, జనవరి 6: నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ తొలి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణుగౌడ్, నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ల అధ్యక్షతన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మార్కెట్ అభివృద్ధి పనులపై చర్చించారు. అలాగే రెండు ఎకరాల మున్సిపల్ ఆధీనంలో ఉన్న మార్కెట్ కమిటీ స్థలాన్ని తిరిగి మార్కెట్‌కు ఇప్పించేందుకు, రెంట్ ఫిక్స్ చేయడం, ఆఫీస్ బిల్డింగ్, యార్డులో మంచి నీటి కనెక్షన్స్, మార్కెట్ యార్డులో టాయిలెట్స్ నిర్మాణం తదితర విషయాన్ని సమావేశలలో చర్చించారు.
ఈ సందర్భంగా వీటిపై ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో క్యాతం దశరథ్ యాదవ్, కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌పేట్‌లోని గురుగోవింద్ సింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఫ్లోర్ ఎక్సరిక్ బాయ్స్ అండ్ గర్ల్స్ జిమ్నాస్టిక్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన శ్రీవిద్య, ప్రజ్వల్ కుమార్‌లను సీనియర్ జిమ్నాస్టిక్ కోచ్ బ్రహ్మానంద ప్రసాద్ అభినందించారు.




### నాణ్యతా ప్రమాణాలు కీలకం



ప్రశంసా పత్రాన్ని ప్రదర్శిస్తున్న శ్రీవాత్సవ, శ్రీనివాస్, మోహన్ రెడ్డి, చేతన్

ఖైరతాబాద్, జనవరి 6 : పారిశ్రామిక రంగాభివృద్ధిలో నాణ్యతా ప్రమాణాలు ఎంతో కీలకంగా ఉంటాయని క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డీకే శ్రీవాత్సవ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశీయంగా ఉన్న పరిశ్రమల్లో నాణ్య తా ప్రమాణాలు పాటించేలా తమ సంస్థ విశేష కృషి చేస్తుందన్నారు. రైల్వే, ఎన్ఎండీసీ, బీహెచ్ఈఎల్ లాం టి సంస్థలు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చొరవ తీసుకున్నామన్నారు. ఈ ఏడాది అమెరికాకు చెంది న వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ద్వారా అత్యున్నత పురస్కారం, ప్రశంసలు తమ సంస్థ అందుకుందని తెలిపారు. ఈ సమావేశంలో ఫక్షరం మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, డైరెక్టర్లు చేతన్, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

### రేషన్ బియ్యం పట్టివేత

శంషాబాద్ రూరల్ : అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేయడంతో పాటు పక్క రాష్ట్రాలకు తరలిస్తున్న బియ్యాన్ని శంషాబాద్ ఎస్‌వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గగన్ పహాడ్ పారిశ్రామిక వాడలో అక్రమంగా ఓ గోదాంలో నిల్వ చేసి అక్కడి నుంచి పక్కరాష్ట్రాలకు తరలిస్తున్న ఇద్ద రు వ్యక్తులతో పాటు 15 క్వింటాళ్ల బి య్యం, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆర్‌జీఐఏ పోలీసుల కు అప్పగించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### ప్రజా సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్‌నగర్: నగరంలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ నగర కార్యదర్శి ఎస్.ఛాయాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హిమాయత్‌నగర్ లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. నగరంలో పేద,మధ్య తరగతి ప్రజలు నివసించే ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి,అర్హులైన పేదలకు ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు.
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో పేదలకు ఇచ్చిన హామీలను అమ లు చేయాలని లేని పక్షంలో ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## పలు నియోజకవర్గాల్లో ఓటరు జాబితా విడుదల

### ఖైరతాబాద్‌లో మొత్తం ఓటర్లు 2,94,585

ఖైరతాబాద్, జనవరి 6 : ఓటర్ల తుది జాబితా-2025ను జీహెచ్ఎంసీ విడుదల చేసింది. ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో సర్కిల్ -18 డిప్యూటీ కమిషనర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి ప్రశాంతి తుది జాబితాను విడుదల చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో మొత్తం 242 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 109 పోలింగ్ భవనాలు ఉన్నట్లు తెలిపారు. నూతనంగా ఓటరు నమోదు, సవరణల ద్వారా ఖైరతాబాద్‌లో మొత్తం ఓటర్లు 2,94,585 మంది ఉన్నట్లు ఈఆర్‌వో ప్రశాంతి పేర్కొన్నారు. వీరిలో పురుషులు 1,52, 412, మహిళా ఓటర్లు 1,42,136, థర్డ్ జెండర్లు 37 మంది ఉన్నారని, వారిలో వృద్ధులు 3,004, యువ ఓటర్లు 2,617, దివ్యాంగులు 1,572 మంది ఉన్నట్లు తెలిపారు.

### జూబ్లీహిల్స్‌లో 3,89,954 మంది ఓటర్లు

జూబ్లీహిల్స్,జనవరి 6: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో 3,89,954 మంది ఓటర్లు నమోదయ్యారు. సోమవారం ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్‌ను జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ జూబ్లీహిల్స్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, డీసీ జాకియా సుల్తానా విడుదల చేశారు. జూబ్లీహిల్స్‌లో 131 పోలింగ్ భవనాల్లో 329 పోలింగ్ స్టేషన్లున్నాయి. ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో 2,03,137 మంది పురుషులు, 1,86,793 మంది మహిళలు, 24 మంది థర్డ్ జెండర్ ఓటర్లున్నారు. కాగా జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు ఫొటో ఎలక్టోరల్ రోల్‌ను యూసుఫ్‌గూడలోని జీహెచ్ఎంసీ కార్యాలయ నోటీసు బోర్డులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ, ఇన్‌చార్జ్ ఏఎంసీ బాలరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ గద్దె కూల్చివేత

ఖైరతాబాద్, జనవరి 6 : ఖైరతాబాద్ డివిజన్‌లోని గాంధీతాతానగర్‌లో ప్రైవేట్ అపార్ట్‌మెంట్ కోసం ఫుట్‌పాత్‌పై అక్రమంగా నిర్మించిన ట్రాన్స్‌ఫార్మర్ గద్దెను జీహెచ్ఎంసీ సిబ్బంది కూల్చివేశారు. గత ఏడాది నవంబర్ నెలలో ఇక్కడ నిర్మించిన గద్దెను పోలీసుల సహకారంతో జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేయగా, మళ్లీ అదే స్థానంలో అపార్ట్‌మెంట్‌కు చెందిన వారు ప్రైవేట్ వ్యక్తులతో మళ్లీ ట్రాన్స్‌ఫార్మర్ గద్దెను నిర్మించారు. స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోలేదు. దీంతో 'పుత్‌పాత్‌పై ట్రాన్స్‌ఫార్మర్ గద్దె ఏర్పాటు' శీర్షికతో నమస్తే తెలంగాణలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు సోమవారం గద్దెను తొలగించారు. ఈ క్రమంలో అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన వారు అడ్డుకునే ప్రయత్నం చేయగా, స్వల్ప ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో పోలీసులకు సమాచారం అందించగా, వారి సమక్షంలో జీహెచ్ఎంసీ సిబ్బంది గద్దెను కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని, వారిపై చర్యలు తీసకుంటామని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్



జేసీబీ ద్వారా కూల్చివేసిన ట్రాన్స్‌ఫార్మర్ గద్దె

## చిత్రపురి బాధితులకు అండగా ఉంటాం

### చిత్రపురి కమిటీని రద్దు చేసి అడహక్ కమిటీని ఏర్పాటు చేయాలి

రవీంద్రభారతి, జనవరి 6 : మణికొండ చిత్రపురి కాలనీ, డా.ఎం ప్రభాకర్‌రెడ్డి సినీ వర్కర్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని, ఆ కమిటీని రద్దు చేసి అడహక్ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని అఖిల పక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. సోమవారం బషీర్‌బాగ్‌లో జరిగిన అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు ఆమ్‌ఆద్మీపార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డా.దిడ్డి సుధాకర్ అధ్యక్షత వహించిగా సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డీజీ నరసింహారావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శరణ్‌కౌశిక్‌యాదవ్, టీజేస్ నాయకులు నర్సయ్య, సీనియర్ రాజకీయ నాయకులు దేశ్‌పాండే తదితరులు పాల్గొని ప్రసంగించారు. దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ..చిత్రపురి బాధితులకు అండగా ఉండడటమే కాకుండా అవినీతి అధికారులను భరతం పడుతామన్నారు. చరణ్‌కౌశిక్‌యాదవ్ మాట్లాడుతూ.. చిత్రపురి బాధితులకు అండగా ఉంటామని , అవినీతిపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతామని ఆయన పేర్కొన్నారు. సీపీఐ కార్యవర్గ సభ్యులు డీజీ నరసింహారావు మాట్లాడుతూ.. ఎర్రజెండా చిత్రపురి బాధితులకు అండగా ఉంటుందని, చిత్రపురి అక్రమాలను అరికట్టేవరకు సీపీఐ బాధితుల పక్షాన ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.బాలరాజు, సుంకరి రవీందర్, కస్తూరి శ్రీనివాస్, శ్యాంరావ్, రమావేణి, రాజు, కాంట్రాగడ్డ రవితేజ, మద్దినేని రమేష్, బాధితులు నిర్మల, పద్మావతి, ఆప్ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలితాలు సాధిస్తే..సమాజంలో గుర్తింపు

### క్యాలెండర్ ఆవిష్కరణలో వీసీ అల్దాస్ జానయ్య

మన వృత్తిని గౌరవిస్తూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ అల్దాస్ జానయ్య అన్నారు. సోమవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగులు ఆయన చాంబర్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీసీ జానయ్య మాట్లాడుతూ సమయాన్ని వృథా చేయకుండా మంచి ఫలితాలు సాధిస్తే సమాజంలో మంచి గౌరవం ఉంటుందన్నారు. సమష్టిగా పని చేయాలని సూచించారు. అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డా. రజినీ కాంత్, ఉపేందర్,



చైతన్య, సతీష్ , ప్రశాంత్, కుమార స్వామి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎస్సీ ,ఎస్టీ సంఘాల నేతలు వీసీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బాలాజీ నాయక్, ప్రవీణ్ కుమార్, నర్సింగ్ రావు , రంజిత్ కుమార్ , బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు .
- వ్యవసాయ యూనివర్సిటీ

## మృతదేహం లభ్యం

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 6: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుర్గానగర్ బస్ స్టాండ్ ప్రాంతంలో ఓ వ్యక్తి పడి ఉన్న ట్లు సమాచారం అందిందన్నారు. వెంట నే ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా సుమారు 55-60 ఏండ్ల మధ్య వ్యక్తి చనిపోయి ఉన్నట్లు గుర్తించామన్నారు. స్థానికంగా భిక్షాటన చేస్తూ జీవిస్తుండని అనారోగ్యతో మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### మంటలు రాజేసిన వంటలు

ఖైరతాబాద్, జనవరి 6 : వంటలు వండుతుండగా ఓ రెస్టారెంట్‌లో మంట లు చెలరేగాయి. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం....గ్రీన్‌ల్యాండ్స్ వద్ద ఉన్న వైట్ హౌస్ భవనంలో మధూస్ కిచెన్ పేరుతో రెస్టారెంట్ నిర్వహిస్తున్నారు. సోమవారం వంటలు చేస్తుండగా, ఒక్కసారిగా మంటలు ఎగిసిపడి అందులోని సామ గ్రి దగ్ధమైంది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, అగ్ని మాపక వాహనాన్ని తెప్పించి మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఎవరికి గా యాలు కాలేదు. కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client, **AKBER KHAN,** S/o Late Yousuf Khan, aged 46 years, Occupation: Business, residing at H.No. 18-8-589/1/84, R.S.A. Residency, Akbar Nagar, Charminar, Hyderabad, Telangana, the following is hereby stated:

**The cancellation of the Memorandum of Understanding (MOU)** executed on Non-Judicial Stamp Paper of Rs. 100 bearing Serial No. BK 534083 was duly served upon **YEPUGANTI VENKATA LAKSHMI, W/o Venkanna Babbu,** via registered post on 17.12.2024. Additionally, the same notice was forwarded to her WhatsApp numbers (7396596524 and 8179116096) on 18.12.2024.As a final measure to ensure effective service and eliminate any dispute or ambiguity regarding the receipt of the notice, the same has now been dispatched to her Aadhaar-linked address. Furthermore, based on newly acquired information regarding her current residential address, this public notice is being issued to fulfil all legal formalities.

**Therefore,** from this date forward, **YEPUGANTI VENKATA LAKSHMI** shall not interfere in my client's property, bearing Municipal No. 8-1-303/65 (PTIN No. 1100860845), admeasuring 200 Square Yards (or equivalent to 167.2 Square Meters), out of the land under S.No. 2, 5, 10, and 11, situated at Vivekananda Nagar, Shaikpet Village and Mandal, Hyderabad, Telangana State, which is bounded as follows: **NORTH** : Plot No. 62 **SOUTH** : 30' Wide Road **EAST** : Plot No. 60 **WEST** : Plot No. 64

This notice serves as a legal Notice, and any interference with my client's property shall be dealt with strictly as per law.

Since I have no other remedy, I am serving this public notice through my Advocate Sri Mohd Akram Uddin Khan (Advocate) to ensure compliance with legal formalities as per the court and to avoid any future legal obligations or disputes.

**Mohd Akram Uddin Khan** (Advocate)
#19-2-536, Fateh Darwaza, Hyderabad.
**Cell. No. 8074720146**